# యేసు పునరుత్థానపు చర్చ. శీర్షిక - 3.

అనౌన్సర్: నజరేయుడైన యేసు సిలువ వేయబడి, ఘనముగా సమాధి చేయబడి, మూడవ దినమున మరణమునుండి లేచినాడని క్రైస్తవ సంఘము రెండు వేల సంవత్సరముల నుండి ప్రకటించు చున్నది.

**డా. క్రైగ్ ఏ. ఏవాన్స్, :** దానికి తగిన సాక్ష్యాదారాలు ఉన్నాయి, మూలాధారాలున్నాయి, ఈ విషములు తటతెల్లము గావించబడుతున్నవి. ఈ సాక్ష్యాలు భలమైన పండితునిగా నా అభిప్రాయము.

అనౌన్సర్: ఐతే కొందరు మాత్రం యేసు సిలువలో మరణించక కేవలం స్పృహ మాత్రమే కోల్పోయాడు అందుకే సమాదిలోనుండి లేచి రాగిలిగినాడాని అంటున్నారు. మరికొందరు ఆధునిక పండితులు యేసు సిలువపైనుండి చెత్తకుప్పలో పడవేయబడగా వీదికుక్కలు తినివేసినవి అంటున్నారు. యేసు "పునరుత్థాన ప్రత్యేక్షతలనేవి" కేవలం మతభ్రమలని, దుఃఖము వలన కలిగిన ధర్శనాలని, యేసు శారీరకముగా ప్రత్యక్షము కాలేదని అంటున్నారు.

**డా. ఎడ్విస్ యమౌచి, :** పునరుత్థానం నిజంగా జరిగియుండక పోతే మేము ఇక్కడకు వచ్చి దీనిని చర్చించము. క్రైస్తవ ఉద్యమం అభివృద్ధి చెంది ఉండేదికాదు.

**డా. గేరి హెబెర్మాస్:** నాస్తికునిగా పదేళ్ళు జీవించానుజీవితానికి అర్ధంలేదని తలుస్తుండే వాడిని. న సందిపై ఆకులు చెదరి పడుతూ నా కథ ముగిసిపోతుందనుకున్నాను. దీనికర్థం ఉన్నదా? ప్రత్యేకముగా పునరుత్థానంపై పరిశోధనలు ప్రారంభించాను. మీకు తలుసా? ఈ పరిశోధన ఎటువైపు వెల్తున్నదా అని కొన్ని సార్లు ఆలోచిస్తుండేవాడిని. చివరికి నేనీ కారడవిలోంచి, నిరాశలో నుంచి బయటపడ్డాను. నాకైతే, జీవితానికొక అర్ధమున్నదని పునరుత్థానం చెప్పింది. యేసు క్రీస్తు మృతులలోంచి లేపబడినందున మనకు నిత్య జీవము లభించింది.

అనౌన్సర్: చరిత్రలో లభించిన క్రైస్తవ మరియు ఇతర సాక్ష్యాదారాలు మనకు యేమని తెలుపుతున్నవి?

**డా. విలియం లేన్ క్రైగ్, :** మనం యేసును, యేసులనే ఉండనివ్వాలి. ఆయనను తనను గురించి తానే చెప్పుకోనివాలి. లేకపోతే, మీ సొంత అభిప్రాయాలను ఆయనకు ఆపాదించి, ఆయన్ను మంచి వానిగా చూపే ప్రయత్నం చేస్తారు. ఇలా చేస్తే మీ లాగే కనిపించే యేసు దీన్లోంచి బైటకొస్తాడు.

అనౌన్సర్: యేసు క్రీస్తు నిజంగా మృతులలోంచి లేచాడని ఈ సాక్ష్యాదారాలు నిరూపించడం వలన మీ జీవితం ఏవిదంగా మారిపోతుంది?

**డా. డారెల్ బోక్:** యేసు, ఆయన చెప్పిన వ్యక్తియే ఐతే. అందరం ఆయనకు లెక్క అప్పగించవలసి వస్తుంది. ఇది ఎంతో భాదాకరమైన విషయం.

అనౌన్సర్: జాస్ ఆంకర్ బర్గ్ షోయొక్క ప్రత్యేక కార్యక్రమంలో కలుసుకొని ప్రసిద్ధ చరిత్రకారులు, వేదాంత పండితులు భూగర్భ శాస్త్రజ్ఞుల చర్చలను తప్పక చూడండి.

*****

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : యేసు జీవితాన్ని పరిశీలిస్తున్నాం. తాను దేవుని కుమారుడనని చెప్పుకున్నాడా? లోక పాపములకై తాను సిలువపై మరణిస్తానని చెప్పాడా? మరణం తర్వాత యేసు మృతులలోంచి లేచి శిష్యులకు కనపడ్డాడనే సాక్ష్యాధారాలు ఏమైనా ఉన్నాయా? నిజంగా తెలుసుకోవాలనుకుంటున్నవారికి బలమైన నమ్మకాన్ని కలిగించే చరిత్రాధారాలు ఏమైనా ఉన్నాయా? ఉన్నాయని విమర్శక పండితులంటున్నారు. గత కొద్దివారాలలో, యేసు జీవితాన్ని పరిశీలిస్తున్న విమర్శక పండితులందరూ అంగీకరించే పన్నెండు చరిత్రాధారాలను చూపాము. ఆ పట్టికలో ఐదవ అంశం విచిత్రమైనది. వినండి. పునరుత్థానుడైన యేసును చూశామనిపించే అనుభవం తమకు కలిగిందని శిష్యులు నమ్మారు దీనికాదారమెంతని చరిత్రకారుడు డాక్టర్ గారి హెబర్మాస్ నడిగాను. వినండి.

**డా. గేరి హెబెర్మాస్:** మంచిది, యేసు సిలువ వేయబడినాడని, ఆ కాలపు ప్రజలందరూ అంగీకరిస్తున్నందున ఇక్కడ ముఖ్యమైన అంశమేమిటంటే, అక్కడ కొందరు ప్రత్యక్షసాక్షులు, యేసు క్రీస్తు యొక్క శిష్యులు, స్త్రీలు, పురుషులు, పునరుత్థానుడైన క్రీస్తును తాము చూశామని గట్టిగా నమ్మారు లేదా కంచం వేరుగా చెబితే కలిగిన అనుభవంలో పునరుత్థానుడైన యేసును చూశామని వారు తలించారు. వారలా ప్రకటించారు గనుక మనకు తెలిసింది, పునరుత్థానుడైన యేసును చూశామనే విశ్వాసానికి ఇది ముఖ్యమైన సాక్ష్యమని నేననుకుంటున్నాను.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** : చరిత్ర పరిశుడు యేసును గురించిన డా. బెస్ వితరింగ్టన్ ప్రజాదరణపొందిన పుస్తకాలను రాశాడు. ఇతడు ఆస్బురి సేమినరీలో క్రొత్త నిబంధన ప్రొఫెసరుగా ఉన్నాడు. యేసు శిష్యులకు కనిపించి ఉండాలని చరిత్రకారులెందుకంటున్నారని అడిగాను. వారు దాన్ని నమ్మారు. ఐతే వారు దాన్ని చూశారని మనమెలా చెప్పగలం?

డా. బెస్ విథరింగ్టన్.: చూడండి, శిష్యులు మానసిక స్థితి ఎలా ఉందని చూస్తే యేసు ఎవ్వరో తెలియదని చెప్పి, ఆయన్ను వదిలిపేసి అప్పగించడం, యేసు మరణం తర్వాత కథముగిసిందని వరను కున్నారని మీరు నమ్మితే, యేసు సిలువ మరణం తర్వాత వారి ఆలోచనతో మార్చివేయడానికి ఏదో, ముఖ్యమైనకార్యం అక్కడ జరిగి యుండాలి. ఆదిమ యూదులు సిలువ వేయబడే మెస్సయ్యకోసం ఎదురు చూడలేదు. యేసే మెస్సయ్య అనే వదంతిని మీరు అణిచివేయాలనుకుంటే, ఆయన్ను సిలువ వెయ్యండి దాంతో ఆయన నిజమైన దేవుడు కాదని నిరూపించాబడుతుంది. ఇప్పుడు శిష్యుల మనసులు కృంగిపోతాయి, వారి ప్రపంచం తల క్రిందులైపోయింది , గత ఏడాది, రెండేళ్ళు, మూడేళ్ళు యేసు క్రీస్తును వెంబడిస్తూ జీవితాలను వృధాచేసుకున్నారు, వీరి అభిప్రాయాన్ని ఏది మారుస్తుంది? వెలుపలనుండి వచ్చిన ఏదో ఆలోచన బడిసెలాగా వారి తలపైన తలగాలి. ఆ దెబ్బతో యేసు చనిపోయి వెళ్లి పోయాడనే అభిప్రాయం వారి మనసుల్లోంచి తొలగాలి, ఏదో ఒకటి నాటకీయంగా జరిగి యుండాలి. దీన్ని తెలిపేందుకు యేసు మరణానికి, ఆది సంఘపు మధ్యనున్న పెద్ద కారణాన్ని కనుగునాలని జర్మను పండితుడు మార్టిను డిబిలియసు ఒకసారి అన్నాడు. ఆ పెద్ద కారణాన్ని కనుగోనకుంటే, దీన్లోని చారిత్రకసంబంధాన్ని మనం వివరించలేము.

డా. జాన్ ఆంకర్ బర్గ్: : తర్వాత, యేసు, శిష్యులకు కనిపించాడని వారు నమ్ముతున్న సంగతి క్రైస్తవేత్తర రచయితలకు తెలుసునని సూచించే సాక్ష్యమున్నదా? జవాబు, ఉన్నది! డా. గారి హెబర్మాస్ వివరిస్తారు.

డా. గేరి హెబెర్మాస్: సిలువ వేయబడిన సమయంలో భూమిపైన చీకటి కమ్ముకోవడమే కాక, యేసు తరువాత శిష్యులకు కనబడి, తన శరీరంపైని గాయాలను చూపాడని, తన ఫ్లెగోస్ చెబుతున్నాడు. ఆయన్ను వారు తాకారో లేదో చెప్పబడలేదు కానీ, ఆయన తిరిగి లేచి శిష్యులకు కనిపించాడు.

యేసు మూడు రోజుల తరువాత ప్రత్యక్ష్యమయ్యాడని యోసీఫసు చెప్పిన మాట వివాదమయ్యింది. ఐతే దీన్ని గురించి పలువురు పందితులేమంటున్నారంటే, "యేసు ప్రత్యక్షమయ్యాడని శిష్యులు ప్రకటించారని", ఆదిలో వ్రాయబడినదాని వారంటున్నారు. నిజంగా అలా వ్రాయబడి యుంటే, పలువురు పండితులు దీన్ని అంగీకరిస్తుంటే, మేము చెప్పదలచిన అంశంకూడా యిదే.

కొందరు మిధ్యావాదులు పునరుత్థానాన్ని అంగీకరిస్తున్నారు. ఆది కాలంలో వచ్చిన"సత్య సువార్త" నాకు గుర్తుకొస్తున్నది. Treatise On The Resurrection కూడా దీన్ని అంగీకరించింది. "తోమా సువార్త" అనేక వివాదాలకు గురయ్యింది. ఐతే తోమాలో పునరుత్థానం సంగతి లేదని కొందరు వాదిస్తున్నారు. ఐతే తోమా సువార్త లోని మొదటి వచనం, పునరుత్థానుడై సజీవుడైన వాడు మాట్లాడుతున్నాడనే వాక్యం. అందువలన, తోమా సువార్త పునరుత్థానుడైన క్రీస్తును గురించే చెబుతున్నదని ప్రజలంటున్నారు.

ఇద్దరు సుప్రసిద్ధ చెరిత్రకారులు టాకికస్సు, స్యుతోనియస్సులు క్రీస్తు పునరుత్థానాన్ని అంగీకరించారు. యేసు మరణం తర్వాత ఇలాంటి మూఢ నమ్మకం కలగడం వినోదంగా ఉన్నదన్నారు, కనుక మధ్యధరా సముద్ర ప్రాంతాన జరిగిన ఈ మర్మ బోధకు ఆధారాలేమితని మీరు చెప్పాలి.

మనకిద్దరు చరిత్రకారులు కొన్ని సంగతుల్ని చెప్పారు ఫ్లెగోస్ తో పాటు యోసీఫసు కూడా కొన్ని అంశాలను చెప్పాడు. కొన్ని మర్మ గర్భిత సువార్తలున్నాయి. క్రొత్త నిబంధనకు వెలుపల మనకు ఇన్ని ఆధారాలు దొరికాయి.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : యేసు, మరణం తర్వాత పలువురికి కనిపించాడని క్రైస్తవ రచయితలు ఏ ఆధారాన్ని బట్టి వ్రాసారు? అది శిష్యులు, ఆ కాలపు ప్రజలు, పునరుత్థానుడైన యేసు ప్రత్యక్షతను అనిభావిన్చారని విమర్శక పండితులలో పలువురు నమ్మడానికి, పౌలు, కొరింధీ సంఘానికి వ్రాసిన పత్రికలోని చారిత్రిక సమాచారమే ముఖ్యకారణమని, తత్వవేత్త డా. విల్లియము లేను క్రైయిగు చెప్పారు. వినండి.

**డా. విలియం లేస్ క్రైగ్, :** యేసు మరణం తర్వాత, తిరిగి లేచి ప్రజలకు కనిపించాడనే మాటను క్రొత్త నిబంధన పండితులందరూ అనుకూల మనస్తత్వంతో పరిశీలించడానికి, జర్మను క్రొత్త నిబంధన పండితుడు జోవాకిం జేరేమియాసు మొదటి కొరింధీ 15 లో పౌలు, తన సొంత అభిప్రాయాన్ని వ్రాయడం లేదని, తనకు లబించిన పురాతన క్రైస్తవ పారంపర్యాన్ని విశ్వాసులకు తెలుపుతున్నాడని వ్రాయడం కారణమయ్యింది. ఆది కాలపు బోధకులు పవిత్ర పారంపర్యాన్ని అందుకుని ప్రజలకు బోధించే పదజాలాన్ని పౌలు వ్రాసాడు. పౌలు, కొరింధీయులకు చెబుతున్నది, "నాకియ్య బడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని". ఆ తర్వాత, ఈ పురాతన పార్యంపర్యాంశాన్ని చెప్పాడు. లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతిపొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను. కేఫాకును, పండ్రెండుగురికినీ కనబడెను. ఐదు వందల సహోదరులకు ఒక్క సమయమందే కనబడెను. వారిలో అనేకులు ఇంకనూ నిలిచి యున్నారు, కొందరు నిద్రించిరి. తర్వాత యాకోబుకును, అపోస్థలులందరకునూ కనబడెను. అందరికి చివర ఆకాలమందు పుట్టినట్టున్న నాకునూ కనబడెను. (1 కొరింధీ 15:3-8).

ఈ ఆదిఐతిహ్యం యేసు సిలువ తరువాత ఐదేళ్ళలో జరిగిందని నిర్ణయించారు. ఈ విధంగా, మనకు ఆది క్రైస్తవ ఐతిహ్యంలో, ఈ సంగతులను కనులారా చూచినా ప్రత్యక్ష సాక్షుల పేర్లు, నజరేయుడైన యేసును ఆయన మరణం తర్వాత చూచామని చెబుతున్న ఆది క్రైస్తవ సంఘ ప్రముకుల పేర్లు లభించాయి. ఇదంతా మతిభ్రమ అని మనం తోసిపారవేయవచ్చు. ఐతే, ఇది జరగలేదని మాత్రం చెప్పలేము. అందుకే, పౌలా ఫ్రెడ్రిక్సన్, ABC

కార్యక్రమలో, వీరు ఏదో అద్భుతాన్ని చూశామని గట్టిగా నమ్మారని, ఆ అద్భుతం వారి జీవితాల్ని మార్చివేసిందని, చరిత్ర పండితురాలిగా నేను చెబుతున్నానన్నది.

కేవలం ఈ కార్యక్రమాన్ని బట్టి, ప్రధమ శిష్యులు, ఆది విశ్వాసులు, పునరుత్థానుడైన యేసును చూసిన అనుభవాన్ని పొందారని, నేను ముందే చెప్పినట్లుగా, క్రొత్త నిబంధన పండితులందరు, ఎలాంటి సందేహం లేకుండా అంగీకరించారు.

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : ఇప్పుడు, మీ కోక ప్రశ్న. మరణంలోంచి లేచిన యేసు ఎందరికి కనిపించాడనుకుంటున్నారు? కొద్దిమందికేనా? కేవలం విశ్వాసులకేనా? కాదు. చరిత్రకారుడు డా. గారి హెబర్మాస్ అందిస్తున్న సాక్ష్యం మిమ్మల్నాశ్చర్యపరిస్తుంది.

**డా. గేరి హెబెర్మాస్:** ఔను, నిజమే, ఆ పట్టిక మొదటి కొరింధీ 15 లో ఉంది, పట్టికలో పలువురు వ్యక్తులు, సంఘ నాయకులున్నారు. పెతురుతో ప్రారంభించి, పౌలు తనతో ముగించాడు, మధ్యలో యేసు సోదరుడు యాకోబు ఉన్నాడు. ముగ్గురు ప్రముఖులు పునరుత్థాన యేసును చూశారు. ఇంకా అనేకులు చూశారు. పునరుత్థానుడైన యేసు కనిపించాడనేందుకు వీరు ముఖ్య సాక్షులుగా ఉన్నారు. పన్నెండుగురున్నారు. అపోస్థులులందరికీ కనబడినాడు, ఐదువందలకు మించిన సహోదరులు, వీరిలో అనేకులు ఇంకనూ ఉన్నారు.

ఇక్కడ మనం సువార్తలను పరిశీలిస్తే స్త్రీలకివ్వబడిన ప్రాధాన్యత కనిపిస్తుంది. సమాధి వద్దకు పలువురు స్త్రీలు వెళ్ళారు. మగ్ధలేనె మరియా ఒంటరిగా వెళ్లి యుండవచ్చును. శూన్య సమాధిని, తరువాత యేసును చూసామని వారన్నారు. అంతేకాక మీ వాదం నిలబడాలంటే మీరు స్త్రీలను వాడకూడదు. ఎందుకంటే వారు కోర్టుకు వెళ్ళలేదు. స్త్రీల సాక్ష్యంతో మేరు మొదటి శతాబ్దపు ప్రజల్ని ఒప్పించలేరు, కనుక స్త్రీలతో ప్రారంభించడం మంచి కారణం మగ్ధలేనె మరియతో పని సులభమౌతుంది. స్త్రీలు పునరుత్థాన యేసును చూశారు.

ఎమ్మావు గ్రామానికి ఇద్దరు వ్యక్తులు యేసుతో నడిచినట్లు సువార్తలు చెబుతున్నాయి. ఈ అతిధితో, అనగా యేసుతో కలిసి అనేకమైళ్ళు నడిచేందుకు చాలా సమయమౌతుంది.

ఆయన పలువురు శిష్యులకు కనబడ్డాడు. యోహాను ఇరవైలో యూదా తోమాలు తప్ప, ఆయింటిలో మిగతా శిష్యులందరూ ఉన్నారు. ఒక వారం తర్వాత యేసు మరలా కనబడగా, నీ చేతిని నా ప్రక్కలో ఉంచమని తోమాతో చెప్పిన సంఘటన జరిగింది. తర్వాతి అధ్యాయంలో శిష్యులు సముద్రంలో చేపలు పట్టిన సంగతిని యోహాను వ్రాస్తున్నాడు. మరల యేసు వచ్చి తీరంలో భోజనం సిద్ధపరచగా శిష్యులు దోనెలోంచి యేసును చూశారు. అప్పుడు, దుడుకుతనంతోటి పేతురు, దోనెకంటే ముందు వెళ్లాలని సముద్రంలో దూకాడు, అందరూ

తీరంలో యేసుతో మాట్లాడారు. ఇలాంటి అనేక సంగతులు జరిగాయి. స్త్రీలు పురుషులు యేసును చూశారు. పలువురు వ్యక్తులు యేసు క్రీస్తును చూశారు. ఇండ్లలోపల, వెలుపల, కూర్చుని, నిల్చుని, చేపలు పడుతూ, తీరపు భోజనం చేస్తూ, వారితోటి నడుస్తూ, ఎన్నో చోట్ల పలుచోట్ల కనిపించాడు.

మీరు జాస్ ఆంకెర్ బర్గ్ షోను చూస్తున్నారు. దీన్లో సుప్రసిద్ధ చరిత్రకారులు, వేదాంతులు, పురావస్తు శాస్త్రజ్ఞులు పాల్గొని, యేసు మృతులలోంచి లేచాడనేందుకు లభించిన చారిత్రిక సాక్ష్యాధారాలను పరిశీలిస్తున్నారు.

డా. ఎస్. టి. వ్రైట్: కనుక చరిత్రకారుడు, అతడు మహమ్మదీయుడైనా, క్రైస్తవుడైనా లేక ఏమతంవాడైనా, "యేసు క్రీస్తు సిలువ వేయబడి మరణించినా, ఆయనే మెస్సయ్య అనే మాట, ప్రపంచం మొత్తంలో ఎందుకు ఇంతగా విస్తరించిందని తప్పక ప్రశ్నించాలి" ఆయన మృతులల్లోంచి లేచినందువలననే, అనేది దీనికి జవాబు.

**డా. బెస్ విథరింగ్టన్.:** సరే, యేసు శిష్యుల మానసిక పరిస్థితిని గమనిస్తే వారు ఆయనను ఎరుగమని చెప్పి, ఆయనను వదిలివేసి, భటులకు అప్పగించి సిలువపై మరణించిన తర్వాత ఆశ వదులుకున్నట్లైతే, మానసికంగా, ఈ సంగతులను గురించి వారి మనోభావాలను మార్చే విధంగా, యేసు సిలువ వేయబడిన తర్వాత ఏదో ముఖ్యమైన విషయం జరిగి యుండాలి.

**డా. గేరి హెబెర్మాస్:** ఒక్క క్షణం ఆగండి. మీవాదానికే వద్దాం. ముగింపును మీరు నమ్మడంలేదు. ఇక్కడ నిజంగా ఏం జరిగిందని మీరనుకుంటున్నారు? వారు సాధారణంగా ఇక్కడ చర్చిలోంచి తప్పించుకుని పోతుంటారు? ఐతే వారు సహజ సిద్ధాంతాల్ని అనుసరిస్తే గత చెరిత్రలో నిరూపించబడిన అంశాలు, పండితులందరూ అంగీకరించిన అంశాలు, సహజ సిద్ధాంతాలను తోసి పారవేసి, పునరుత్థానాన్ని కచ్చితంగా నిరూపించగలవు.

*****

**డా. జాస్ ఆంకర్ బర్గ్:** : యేసు క్రీస్తు జీవితాన్ని గురించి సుప్రసిద్ధ చరిత్రకారుడు. డా. ఎస్. టి. వ్రైట్ వ్రాస్తున్నాడు. వెస్ట్ మినిస్టరు అబ్బేలో ఈయన బైబిలు పండితుడు ఇరవై రెండేళ్ళు ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో బోధించాడు. పునరుత్థానుడైన యేసు శిష్యులకు అగుపించాడని, అతడూ ఇతర చరిత్ర కారులు ఎందుకు నమ్మియున్నారు.

యేసు పునరుత్థానం తర్వాత క్రైస్తవ సంఘమును గురించి మీరెలా వివరిస్తారు?

డా. ఎస్. టి. వ్రైట్: మంచిది, ఇది నిజంగా చాలా చక్కని ప్రశ్న. ఎందుకంటే క్రైస్తవ మతం ఎలా ప్రారంభమయ్యిందనే అంశమే; మొత్తం ప్రపంచ చరిత్రలో అద్భుతమైన విషయంగా ఉన్నది. క్రీ. శ. 20లో క్రైస్తవ సంఘం ఇంకా ప్రారంభ మావ్వలేదు. క్రీ. శ. 120 లో ఈ క్రైస్తవుల గురించి ఏమి చెయ్యాలని ఉత్తర టర్కీలోని దౌత్య ప్రతినిధి, ఆందోళనతో రోములోని చక్రాదిపతికి ఉత్తరాలు వ్రాయసాగాడు. కనుక ఆ శతాబ్ధంలో అకశ్మాత్తుగా దేశంలో ఈ అసాధారణమైన సమస్య రాజుల ముందు తలెత్తింది. "ఇదెలాగయ్యిందో చెబుతున్నాము. నజరేయుడైన యేసు క్రీస్తు వలనను ఆయన మృతులలోంచి లేచి నందువలనను ఇది జరిగిందని" ఆది క్రైస్తవులు చెప్పారనే ఆధారాలున్నాయి.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : యేసు కనిపించాడని శిష్యులు విశ్వసించారనే సంగతి విమర్శక పండితులు కూడా నమ్మారు. ఐతే శిష్యులు ఏంచూశారని వారడుగుతున్నారు. యేసు శరీరధారిగా వారి ఎదుట నిల్చున్నాడా? లేదా ఏదో దర్శనంలోవాలె వారు ఆయనను చూశారా? డా. బెస్ వితరింగ్టస్ వివరిస్తాడు.

డా. బెస్ విధరింగ్టస్.: శిష్యులు యేసును చూచినట్లు నమ్మారని పలువురు పండితులు కచ్చితంగా చెబుతారు. వారిలో అనేకులు దీనిని అలాగే వదిలివేసి ఇది శిష్యుల మనసులలో జరిగిన ఆలోచన అని చెబుతారు. ఐతే సువార్తలలో మృతులలోంచి యేసు ప్రభువు లేచి ప్రజలకు కనపడిన సంగతుల్ని గమనిస్తే పౌలు చెబుతున్న ఆధారాలను క్రొత్త నిబంధనలోని సాక్ష్యాలను చూస్తే, అవి మరిన్ని సంగతులను తెలుపుతున్నాయి. యేసు మరణం తర్వాత ఆయనను శరీరధారిగా చూసామని శిష్యులు చెబుతున్నారు. సహబోజనం, కనిపించాడు, వారాయనను తాకారు, మామూలు మనిషిలా అప్పుడు కూడా వారితో తిరిగాడు. ఇది దర్శనంలో చూడడాన్ని మించినదని శిష్యులు చెబుతున్నారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మీరు చెప్పిన ఈ నాలుగు, ఐదు సంగతులకు ఆధారాలైన సాక్ష్యులను తృణీకరించి, నిర్లక్ష్యంగా, "యేసు మృతులలోంచి లెవా లేదు. ఐతే, అక్కడ ఏదో జరిగింది", అనే ప్రజలకు మీరు ఈ సందర్భంలో యేమని చెప్పాలను కుంటున్నారు.

డా. గేరి హెబెర్మాస్: మంచిది. ఈ చర్చను మనం ముందుకు నడిపే విధానమే కీలకాంశం. అందరు పండితులు అంగీకరించిన అంశాలతోటి ప్రారంభించాం. మీ వద్ద పట్టిక ఉంది. "ఆ పట్టికను కుదించి మనకిన్ని అంశాలు అక్కరలేదు. అంశాలు చాలా ఎక్కువ". అని మనం చెప్పాగలగాలి

మనం విమర్శక పండితల వాదాల పైన చర్చల్ని సాగిస్తే మనం ఈ విధంగా చెబుతున్నా మన్న మాట - క్రొత్త నిబంధన దీనికన్నా ఎక్కువ చెబుతున్నది. ఐతే మొత్తం క్రొత్త నిబంధనను నేనడగను. మీ పుస్తకాలలో

పలుమార్లు నాకు ఇచ్చిన ఈ కొద్ది సమాచారాన్ని మాత్రం అడుగుతున్నాను. కనుక మీరు దూరంగా జరిగి, మంచి సంగతులు జరిగాయిగానీ అవేమిటో మాకు తెలియదనలేరు. లేదు. మనకు తెలియని వాటిని గురించి ఆలోచించకండి. విమర్శకులు మనకు తెలియదను కుంటున్న వాటిని తెలిసిన వాటిని గురించి మాట్లాడుదాం. మనకు తెలిసిన అంశాలు, ముఖ్యంగా ఆ ఐదు అంశాలు ఉమ్మడిగా 12 అంశాలు. మనకు తెలుసిన అంశాలు మామూలు సిద్ధాంతాల్ని తోక్కివేయగలవు. కనుక మనం దాక్కోకూడదు నిజమే, ఏడు జరిగిందనకూడదు. వద్దు వద్దు, ప్రధమ సాక్షులు పునరుత్థానుడైన క్రీస్తును చూశామని నమ్మారంటూ మీరు అనేక ఆధారాల్ని చూపారు. వారు యేసును చూసారనే జవాబురాకపోతే, మనకొక ప్రత్యామ్నాయం కావాలి. ఐతే పలువురు పండితులు ఆదారిన వెళ్ళాక పోవడం విచిత్రం. వారిలో చిక్కుకుపోయిన భావం, నేను ఈ సిద్ధాంతాన్ని చూపితే నువ్వుకోప్పడతా వంటున్నారు.

నేనంటాను, "ఒక్క క్షణం ఆగు, నీ అంశాల్నే వాడుతున్నాను ముగింపును నీవునమ్మకపోతే, ఇక్కడ ఏమి జరిగింది? నిజంగా ఏంజరిగిందనుకుంటున్నావు?" వారిక్కడ సాధారణంగా చర్చలోంచి ఏదో ఒక ప్రక్కకు తప్పుకుంటారు. ఐతే వారు సహజ సిద్ధాంతాన్ని పాటించాలంటే, లోకానికి తెలిసిన చరిత్రాంశాలు, పండితులు అంగీకరించిన అంశాలు ఈ సహజ సిద్ధాంతాలను ప్రక్కకు తోసివేసి పునరుత్థానం జరిగిందనే ఆధారాలనివ్వగలరు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : మా మాటల్ని విని, జ్ఞాన యుక్తంగా నిర్ణయం తీసుకుని, నిజంగానే పునరుత్థానం జరిగిందని కొందరంటారు తర్వాతేం చెయ్యాలి.

డా. విలియం లేస్ క్రైగ్, : తర్వాత, నజరేయుడైన యేసు వద్దనిత్య జీవమనే తలుపు యొక్క తాళమున్నదని ప్రజలు గుర్తించాలి. యేసు చెప్పినది, "పునరుత్థానమును జీవమును నేనే. విశ్వసించిన వాడు చనిపోడు"(యోహాను 11 :25-26). మరణం మనిషి జీవానికి పెద్ద శత్రువు ఎందుకంటే మరణం మనిషి మనుగడకు ముందు ప్రశ్నార్థకాన్ని నిలిపింది. కేవలం బ్రతికి చనిపోవడానికే, ఈ మానవాళి మొత్తం చనిపోయేందుకే బ్రతుకు తున్నట్లైతే, నా జీవితానికి అర్థం ఏమిటి? సమాది మన అంత్యగమ్యంకాదని పునరుత్థానం మనకు బోధిస్తున్నది. యేసు క్రీస్తు వాగ్దానం చేసిన విధంగా, ఆయనను విశ్వసించి, నిత్య జీవాన్ని, దేవునితో సహవాసాన్ని అందుకోవడమే అంత్య గమ్యం.

కనుక, పునరుత్థానం నిజంగా జరిగి ఉన్నట్లైతే, దానివలన ప్రతి మనిషి జీవితం గొప్పగా ప్రభావితమవుతుందని తెలుసుకోండి. దానిపైననే ఇక్కడ భూమిపైనను, మరణం తర్వాతనూ మన లక్ష్యం ఆధారపడుతుంది.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : క్రీఅస్థు మృతులలోంచి లేచాడనే చరిత్రాధారాల వలన మీకు ఆయనపై నమ్మకం కలిగి యున్డోచ్చు. ఐతే సంఘ సభ్యులైనంత మాత్రాన క్రైస్తవులైపోరని గుర్తించండి. మీరిక ఏంచెయ్యాలి. మొదటిగా, తాను దేవుని కుమారుడనని యేసు చెప్పుకున్న మాటను ఈ సాక్ష్యం ధృవీకరిస్తున్నదని గ్రహించండి. రెండవది, యేసు భూమికి వచ్చిన కారణాన్ని, దీనిలోని శుభవార్తనూ మనమీ సాక్ష్యంలో గ్రహించగలం. డల్లాస్ సెమినరీలో క్రొత్త నిబంధన ప్రోఫేసరైన డా. డారెల్ బాక్ వివరిస్తారు.

డా. డారెల్ బోక్: శుభవార్త మీ జీవితంలోకి నిత్యకాలం ప్రవేశించేందుకు దేవుడు సువార్తల్ని అందించాడు. ఒకటికెట్లా కాక ఒక సంబంధంలా యేసు క్రీస్తు మనకొరకు చేసిన కార్యంద్వారా మనం ప్రవేశించేందుకు మార్గాన్ని ఏర్పరచాడు. పాపపరిహారార్ధ బలిగా మాత్రమే కాక, నీవు దేవునితో ఆరోగ్యకరమైన సంబంధంలోకి వచ్చినీ మనసులో సహజ సిద్ధంగా ఉన్న పాపపు ఆలోచనల్ని జయించడానికి. దేవుడా సంబంధంపట్ల అంకిత భావంతో ఉండటామే శుభవార్త ఆ సంబంధం నెలకొల్ప బడాలని తన అద్వితీయ కుమారుణ్ణి మరణానికి పంపించాడు. దీనికై మనం చెయ్యాల్సిన దేంటంటే ఇది కచ్చితమైన భాద్యత యేసు మనకొరకు మరణించాడని విశ్వసించి, క్రీస్తు ద్వారా ఆ సంబంధంలోకి వస్తామని అడగాలి. ఇది చాలా తేలిక, చాలా కష్టం. ఎందుకంటే దేవుడు మీలోకి వస్తే అద్భుత కార్యాలను చేస్తాడు. అప్పుడిక మీరు దేవునితో శాశ్వత సంబంధంలోకి ప్రవేశిస్తారు.

డా. జాస్ ఆంకర్ బర్గ్: : చూడండి. ఈ రోజిక్కడ రెండు రకాలైన ప్రజలు ఈ కార్యక్రమాన్ని చూస్తున్నారు. యేసు వద్దకు వచ్చి ఆయన్ను పూర్తిగా విశ్వసించిన వారు, లేదా విశ్వసించని వారు. యేసును విశ్వసించాలని మీరు కోరుతున్నట్లైతే, మీ జీవితంలో క్రియ చేసి, మిమ్మల్ని రక్షించి క్షమించమని అడగండి. అయన తప్పక రక్షిస్తాడు. మీరిలా కోరుతున్నట్లైతే, మిమ్మల్ని ప్రార్ధనలో నడిపిస్తాను. నాతో ఏకీభవిస్తారా?

ఓదేవా నేను పాపినని గ్రహించాను, నన్ను నేను రక్షించుకోలేను. నేను నమ్ముతున్నాను, యేసు ప్రభువా, నీవు దేవుని కుమారుడవు. నా కోసం సిలువపై పరిహారం చెల్లించావు. నిన్ను విశ్వసించిన వారినందరినీ శుద్ధీకరిస్తున్నావు. నాపైన నాకున్న నమ్మకాన్ని వెంటనే నీ పైకి మారుస్తున్నాను. నన్ను కశమించి నా జీవితంలోకి రమ్ము. నీవు మరణాన్ని జయించావని, విశ్వాసులకు నిత్యజీవాన్ని ఇవ్వగలవనీ నిరూపిస్తూ మృతులల్లోంచి లేచినందుకు వందనాలు. ఈ క్షణం నుండి, నిన్ను విశ్వసించి, నీవే నా రక్షకుడవని నమ్ముతున్నాను. యేసు నామంలో. ఆమెన్!

మీరు ఇలా ప్రార్ధించి నట్లైతే, దేవుడు మీ హృదయాన్ని చూసి మిమ్మల్నంగీకరించి మీరాయనతో నిత్యం గడిపేలా మిమ్మలను క్షమిస్తాడని బైబిలు చెబుతున్నది. ప్రభువు నామమున ప్రార్ధించిన వారందరూ రక్షింపబడుదురని బైబిలు చెబుతున్నది.

*****

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని చూసేందుకు ఉచిత John Ankerberg Show App చెసుకోండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**

**ద జాన్ ఆంకర్ బర్గ్ షో**

**పోస్ట్ బాక్స్ 8977**